10-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీ బ్యాటరీని ఛార్జ్ చేసేందుకు తండ్రి వచ్చారు. మీరు ఎంతగా స్మృతిలో ఉంటారో, అంతగా మీ బ్యాటరీ ఛార్జ్ అవుతూ(నిండుతూ) ఉంటుంది "

ప్రశ్న :- సత్యమైన మీ నావకు తుఫాను ఎందుకు వస్తుంది ?

జవాబు :- ఎందుకంటే ఇప్పుడు కృత్రిమాలు చాలా వచ్చేశాయి. కొంతమంది స్వయాన్ని తామే భగవంతుడనని చెప్పుకుంటారు. కొంతమంది రిద్ధి-సిద్ధులను(తాంత్రిక విద్యలు) చూపిస్తారు. అందుకే మనుష్యులు సత్యమైనదేదో కనుక్కోలేకున్నారు. సత్యమైన నావను కదిలించేందుకు ప్రయత్నిస్తారు కానీ సత్యమైన మీ నావ ఎప్పుడూ మునిగిపోదని మీకు తెలుసు. ఎవరైతే ఈ రోజు విఘ్నాలు కలిగిస్తారో, వారే రేపు స్వర్గానికి దారి ఇక్కడ మాత్రమే లభిస్తుందని అర్థము చేసుకుంటారు. అందరికీ ఉండే దుకాణమిదొక్కటే.

ఓంశాంతి అని తండ్రి తన ఆత్మిక పిల్లలకు అనగా ఆత్మలకు చెప్తున్నారు-ఎందుకంటే ఆత్మ చెవుల ద్వారా వింటుంది. ఆత్మలోనే ధారణ అవుతుంది. తండ్రి ఆత్మలో జ్ఞానము నిండుగా ఉంది. పిల్లలు ఈ జన్మలో ఆత్మాభిమానులుగా అవ్వాలి. భక్తిమార్గంలో 63 జన్మలు మీరు దేహాభిమానంలో ఉంటూ ఆత్మ అంటే ఏమిటో తెలియకుండా ఉంటారు. ఆత్మ తప్పకుండా ఉంటుంది. ఆత్మనే శరీరములో ప్రవేశిస్తుంది. దుఃఖము కలిగేది ఆత్మకే. పతితాత్మ, పావనాత్మ అని కూడా అంటారు. పతిత పరమాత్మ అని ఎప్పుడూ వినలేదు. అందరిలో పరమాత్మ ఉంటే పరమాత్మ పతితుడై ఉండాలి. కావున ముఖ్యమైన విషయము - ఆత్మాభిమానులుగా అవ్వడం. ఆత్మ ఎంతో చిన్నది. అందులో పాత్ర ఎలా నిండి ఉందో ఎవ్వరికీ తెలియదు. మీరు కొత్త విషయాలు వింటున్నారు. ఈ స్మృతియాత్ర కూడా తండ్రే నేర్పిస్తారు. ఇతరులెవ్వరూ నేర్పించలేరు. అందులో శ్రమ కూడా ఉంది. క్షణ-క్షణము స్వయాన్ని ఆత్మగా భావించాలి. ఈ ఎమర్జెన్సీ లైటు బ్యాటరీ ద్వారా నడుస్తుంది. దీనిని మళ్ళీ ఛార్జ్ చేస్తారు. తండ్రియే అందరికంటే గొప్ప శక్తి. అనేక ఆత్మలున్నాయి. అందరూ తండ్రి నుండే నేర్చుకోవాలి. తండ్రి సర్వశక్తివంతులు. మనకు వారితో యోగము లేకుంటే ఛార్జి ఎలా అవుతుంది? డిస్‌ఛార్జ్ అయ్యేందుకు ఒక కల్పమంతా పడ్తుంది. ఇప్పుడు మళ్ళీ బ్యాటరీని ఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. బ్యాటరీ డిస్‌చార్జ్ అయిందని ఇప్పుడు మళ్ళీ ఛార్జ్ చేసుకోవాలని పిల్లలైన మీకు తెలుసు. ఛార్జ్ ఎలా చేసుకోవాలి? బాబా అంటున్నారు - నాతో యోగము చేయండి. ఇది చాలా సులభంగా అర్థము చేసుకునే విషయం. నాతో బుద్ధియోగము జోడిస్తే, ఆత్మలైన మీలో శక్తి నింపుకొని సతోప్రధానమైపోతారు. చదువు అనగా సంపాదన. స్మృతి ద్వారా మీరు పావనంగా అవుతారు. ఆయువు పెరుగుతుంది. బ్యాటరీ ఛార్జి అవుతుంది. నేను తండ్రిని ఎంత సమయం స్మృతి చేస్తున్నానని ప్రతి ఒక్కరూ

గమనించుకోవాలి. తండ్రిని మర్చిపోయినందునే బ్యాటరీ డిస్‌ఛార్జ్ అవుతుంది. ఎవ్వరికీ తండ్రితో సత్యమైన కనెక్షన్(సంబంధము) లేదు. పిల్లలైన మీది మాత్రమే సత్యమైన కనెక్షన్. తండ్రిని స్మృతి చేయకుంటే జ్యోతి ఎలా వెలుగుతుంది? జ్ఞానము కూడా ఒక్క తండ్రి మాత్రమే ఇస్తారు.



జ్ఞానమంటే పగలు, భక్తి అనగా రాత్రి అని మీకు తెలుసు. ఆ తర్వాత రాత్రి పై వైరాగ్య మేర్పడ్తుంది. మళ్లీ పగలు ఆరంభమవుతుంది. రాత్రిని మరచి, ఇప్పుడు పగలును స్మృతి చేయమని తండ్రి చెప్తున్నారు. స్వర్గమంటే పగలు, నరకమంటే రాత్రి. పిల్లలైన మీరిప్పుడు చైతన్యంగా ఉన్నారు. ఈ శరీరమిప్పుడు వినాశనమవుతుంది. మట్టితో తయారై మట్టిలోనే కలిసిపోతుంది. ఆత్మ అవినాశి కదా. అయితే బ్యాటరీ డిస్‌ఛార్జి అవుతుంది. ఇప్పుడు మీరు ఎంతో తెలివిగలవారిగా అవుతున్నారు. మీ బుద్ధి ఇంటి వైపుకు వెళ్తుంది. అక్కడి నుండే మనము వచ్చాము. ఇక్కడ సూక్ష్మవతనము గురించి తెలుసుకున్నారు. అక్కడ నాలుగు భుజాల విష్ణువును చూపిస్తారు. ఇచ్చట నాలుగు భుజాలు ఎవ్వరికీ ఉండవు. బ్రహ్మ, సరస్వతులే లక్ష్మీనారాయణులుగా అవుతారని అందుకే విష్ణువుకు నాలుగు భుజాలు చూపించారని ఎవ్వరి బుద్ధిలోనూ ఉండదు. ఈ విషయాలు తండ్రి తప్ప ఇతరులెవ్వరూ అర్థము చేయించలేరు. ఆత్మలోనే సంస్కారాలు నిండుతాయి. ఆత్మనే తమోప్రధానము

నుండి సతోప్రధానంగా అవుతుంది. ఆత్మలే తండ్రిని పిలుస్తాయి - “ఓ బాబా, మేము డిస్‌ఛార్జి అయిపోయాము, ఇప్పుడు మీరు రండి మేము మళ్లీ ఛార్జి చేసుకోవాలి. ఇప్పుడు తండ్రి అంటున్నారు - మీరు ఎంత స్మృతి చేస్తారో అంత శక్తి వస్తుంది. తండ్రి పై చాలా ప్రేమ ఉండాలి. బాబా, మేము మీ వారము. మీ జతలోనే ఇంటికి వస్తాము. తల్లిగారి ఇంటి నుండి అత్తవారింటికి తీసుకెళ్తారు కదా. ఇక్కడ మీకు అలంకరించే తండ్రులు ఇరువురు లభించారు. అలంకారము చాలా బాగుండాలి - అనగా సర్వగుణ సంపన్నులుగా అవ్వాలి. నాలో ఏ అవగుణాలు లేవు కదా? అని స్వయాన్ని ప్రశ్నించుకోవాలి. మనసులో తుఫానులు భలే వచ్చినా, అవి కర్మలోకి తీసుకు రావటం లేదు కదా? ఎవ్వరికీ దుఃఖము ఇవ్వడం లేదు కదా? అని ప్రశ్నించుకోవాలి. తండ్రి దుఃఖహర్తనే కాక సుఖకర్త కూడా అయ్యారు. మనము కూడా అందరికీ సుఖమునిచ్చే మార్గము చూపిస్తాము. బాబా చాలా చాలా యుక్తులు తెలుపుతూ ఉంటారు. మీరు ఒక సైన్యము. మీ పేరే ప్రజాపిత బ్రహ్మాకుమార-కుమారీలు. ఎవరైనా లోపలకు వస్తే మొట్టమొదట మీరు ఎక్కడ నుండి వచ్చారు? ఎవరి వద్దకు వచ్చారు? అని అడగండి. మేము బి.కెల వద్దకు వచ్చామని చెప్తారు. మంచిదే అయితే బ్రహ్మా ఎవరు? ప్రజాపిత బ్రహ్మా పేరు ఎప్పుడైనా విన్నారా? అని అడగాలి.ప్రజాపితకు మీరు కూడా పిల్లలే. అందరూ ప్రజలే కదా. వారు మీ తండ్రే కానీ మీకు తెలియదు. బ్రహ్మా కూడా ఎవరో ఒకరికి పుత్రుడిగానే ఉంటారు కదా. వారి తండ్రికి కంటికి కనిపించే శరీరమేదీ లేదు. బ్రహ్మా-విష్ణు- శంకరులు ఈ ముగ్గురి పైన శివబాబా ఉన్నారు. ఈ ముగ్గురి రచయిత అయినందున వారిని త్రిమూర్తి శివ అని అంటారు. పైన ఉండేది శివ బాబా ఆ తర్వాత ఈ ముగ్గురు(బ్రహ్మా-విష్ణు-శంకరులు) ఉంటారు. వంశ వృక్షము ఉంటుంది కదా. బ్రహ్మాకు తప్పకుండా భగవంతుడే తండ్రిగా ఉంటారు. వారు ఆత్మలకు తండ్రి. అయితే బ్రహ్మా ఎక్కడ నుండి వచ్చారు? తండ్రి చెప్తున్నారు - నేను ఇతనిలో ప్రవేశించి, ఇతనికి బ్రహ్మా అని పేరు పెట్టాను. పిల్లలైన మీకు కూడా కొత్త పేర్లు పెట్టాను. అలాగే ఇతనికి కూడా బ్రహ్మా అని పేరు పెట్టాను. ఇది నా దివ్య అలౌకిక జన్మ అని బాబా అంటారు. పిల్లలైన మిమ్ములను దత్తత తీసుకుంటాను. ఇతనిలో ప్రవేశించి మీకు వినిపిస్తాను. అందుకే ఇతనిని బాప్‌దాదా అని అంటారు. ఎవరిలో ప్రవేశించానో వారి ఆత్మ ఏమో ఉంటుంది కదా. దాని ప్రక్కనే వచ్చి కూర్చుంటాను. రెండు ఆత్మల పాత్ర ఇక్కడ చాలా జరుగుతుంది. ఆత్మను పిలిచినప్పుడు అది వచ్చి ఎక్కడ కూర్చుంటుంది? తప్పకుండా బ్రాహ్మణుని ఆత్మ ప్రక్కనే వచ్చి కూర్చుంటుంది. అలాగే ఇక్కడ కూడా రెండు ఆత్మలున్నాయి.బాప్ మరియు దాదా(తండ్రి మరియు అన్న). ఈ బ్రహ్మాకు కూడా తన జన్మల గురించి తెలియదు, మీకు కూడా మీ జన్మల గురించి తెలియదని తండ్రి చెప్తున్నారు. కల్ప-కల్పము 84 జన్మల చక్రములో తిరిగి మళ్లీ వాపస్ వెళ్తామని ఇప్పుడు

మీకు స్మృతి కలిగింది. ఇది సంగమ యుగము. ఇప్పుడు బదిలీ అవుతారు. యోగము వలన మీరు సతోప్రధానంగా అవుతారు. బ్యాటరీ ఛార్జి అవుతుంది. తర్వాత మరలా సత్యయుగములోకి వస్తారు. బుద్ధిలో మొత్తం చక్రమంతా తిరుగుతూ ఉంటుంది. వివరాలైతే తెలియవు. వృక్షానికి కూడా ఆయువు ఉంటుంది తర్వాత అది ఎండిపోతుంది. ఇక్కడ కూడా మానవులంతా ఎండిపోయి ఉన్నారు.అందరూ పరస్పరము ఒకరికొకరు దుఃఖమిచ్చుకుంటూ ఉంటారు. ఇప్పుడు అందరి శరీరాలు సమాప్తమైపోతాయి. ఆత్మలు మాత్రము వెళ్లిపోతాయి. ఈ జ్ఞానము తండ్రి తప్ప మరెవ్వరూ ఇవ్వలేరు. తండ్రియే విశ్వసామ్రాజ్యమునిస్తారు. ఆ తండ్రిని ఎంతగా స్మృతి చేయాలి. స్మృతిలో ఉండనందున మాయతో చెంపదెబ్బలు తింటారు. అన్నిటికంటే పెద్ద దెబ్బ వికారాలది. బ్రాహ్మణులైన మీరు యుద్ధ మైదానంలో ఉన్నారు కదా, కనుక తుఫానులు మీకే వస్తాయి అయితే ఏ వికర్మలూ చేయరాదు. వికర్మలు చేస్తే ఓడిపోతారు. ఈ పని చేయాల్సి వస్తుందని బాబాను అడుగుతారు. పిల్లలు విసిగిస్తే, కోపము వస్తుందని అంటారు. పిల్లలను బాగా సంభాళించ కుంటే చెడిపోతారు. ప్రయత్నించి కొట్టకుండా చూసుకోవాలి. కృష్ణుని రోటికి కట్టివేసినట్లు చూపిస్తారు కదా. కట్టేసి అన్నము పెట్టకండి. ఏడ్చి ఏడ్చి ఇక చేయనని అంటారు. పిల్లలు కనుక మళ్లీ తప్పు చేస్తారు. శిక్షణ ఇవ్వాలి. బాబా కూడా పిల్లలకు శిక్షణనిస్తారు - పిల్లలూ, ఎప్పుడూ వికారాలకు వశము అవ్వకండి. కులకళంకితులుగా అవ్వకండి. లౌకికంలో కూడా ఎవరైనా కుపుత్రులుగా ఉంటే ముఖము ఇంత నల్లగా ఎందుకు చేసుకున్నావు, కులానికి కళంకము తెస్తున్నావు అని తల్లిదండ్రులంటారు. ఓటమి-గెలుపు, గెలుపు-ఓటమి జరుగుతూ జరుగుతూ చివరికి గెలుస్తారు. ఇది సత్యమైన నావ, తుఫానులు చాలా వస్తాయి. ఎందుకంటే చాలామంది అసత్యమైనవారు వచ్చేశారు. కొంతమంది స్వయాన్ని తామే భగవంతుడని చెప్పుకుంటారు. కొందరు ఇంకేదో చేస్తారు. మంత్ర-తంత్రాల ప్రభావాన్ని కూడా చాలా చూపిస్తారు. సాక్షాత్కారాలు కూడా చేయిస్తారు. సర్వులకు సద్గతినిచ్చేందుకే తండ్రి వస్తారు. ఆ తర్వాత ఈ అడవి గానీ, అడవిలో ఉండేవారు గానీ ఉండరు. ఇప్పుడు మీరు సంగమ యుగంలో ఉన్నారు. ఈ పాత ప్రపంచము శ్మశానమైపోయిందని మీకు తెలుసు. చనిపోయే వారి పై ఎవ్వరూ మనస్సు పెట్టుకోరు. ఈ ప్రపంచము సమాప్తమయ్యే ఉంది, వినాశనము అవ్వనే అవుతుంది. నూతన ప్రపంచము పాతదైనప్పుడే తండ్రి వస్తారు. తండ్రిని బాగా స్మృతి చేస్తే బ్యాటరీ ఛార్జి అవుతుంది. బాబా మురళి చాలా బాగా చదివి వినిపిస్తారు కాని స్మృతి అనే 'పదును' లేకుంటే కత్తికి శక్తి ఉండదు. స్థూలమైన పదును గల కత్తి కాదు. ఇది క్రొత్త విషయమేమి కాదని తండ్రి చెప్తున్నారు. 5 వేల సంవత్సరాల క్రితము కూడా వచ్చారు. ఇంతకుముందు ఎప్పుడు కలిశారు? అని తండ్రి అడుగుతారు. కల్పక్రితం కలిశామని అంటారు. డ్రామా తానే

పురుషార్థము చేయిస్తుందని కొంతమంది అంటారు. ఇప్పుడు డ్రామా పురుషార్థము చేయిస్తూ ఉంది కదా, కనుక చేయండి. ఒకేచోట కూర్చుండిపోరాదు. ఎవరైతే కల్పక్రితము పురుషార్థము చేశారో వారే చేస్తారు. ఇంతవరకు రాని వారు రావాలి. ఎవరైతే జ్ఞానములో నడుస్తూ నడుస్తూ పోయారో వివాహము మొదలైనవి చేసుకున్నారో వారు కూడా డ్రామాలో పాత్ర ఉంటే వచ్చి మళ్లీ పురుషార్థము చేస్తారు. ఎక్కడకెళ్తారు? అందరూ తండ్రి వద్దకే వచ్చితీరాలి. ఆడించాలి(సంతోషించాలి). భీష్మపితామహులు మొదలైనవారు కూడా చివర్లో వస్తారని వ్రాయబడి ఉంది కదా. ఇప్పుడైతే అహంకారముతో ఉన్నారు. ఆ తర్వాత వారి గర్వమంతా సమాప్తమైపోతుంది. మీరు కూడా ప్రతి 5 వేల సంవత్సరాల తర్వాత పాత్రను అభినయిస్తారు, రాజ్యపదవి పొందుతారు. మళ్లీ పోగొట్టుకుంటారు. రోజురోజుకు సెంటర్లు వృద్ధి చెందుతూ ఉంటాయి. విశేషంగా దేవీదేవతల పూజారులైన భారతవాసులకు సత్యయుగంలో దేవీదేవతలుండేవారని, అందుకే మీరు వారిని పూజిస్తున్నారని అర్థం చేయించాలి. క్రైస్తవులు ఏసుక్రీస్తును మహిమ చేస్తారు. మనము ఆది సనాతన దేవీదేవతా ధర్మాన్ని మహిమ చేస్తాము. దీనిని స్థాపించిందెవరు? వారు కృష్ణుడు స్థాపించారని భావించి అతడినే పూజిస్తారు. మీరు కూడా నెంబరువారుగా ఉన్నారు. కొంతమంది కొంత శ్రమను, మరి కొందరు మరింత శ్రమను చేస్తూ ఉంటారు. గోవర్ధన పర్వతాన్ని వ్రేలితో ఎత్తినట్లు చూపిస్తారు కదా.



ఇప్పుడిది పాత ప్రపంచము. వస్తువులన్నిటి నుండి శక్తి తరిగిపోయింది. బంగారు కూడా గనుల నుండి వెలువడడం లేదు. స్వర్గంలో అయితే బంగారుతోనే భవనాలు తయారవుతాయి. ఇప్పుడు ప్రభుత్వము విసిగిపోతూ ఉంది ఎందుకంటే అప్పుచెల్లించవలసి వస్తుంది. అక్కడైతే అపారమైన ధనరాసులుంటాయి. గోడలకు కూడా వజ్ర వైడూర్యాలు పొదగబడి ఉంటాయి. వజ్రాలను పొదిగించుకునే అభిరుచి ఉంటుంది. అక్కడ ధనా భావము(తక్కువ) ఉండనే ఉండదు. అపారమైన ఖజానాలు ఉంటాయి. అల్లా -అవలద్దీన్ నాటకాన్ని కూడా చూపిస్తారు. దీపాన్ని రుద్దుతూనే భవనం వచ్చేస్తుంది. ఇక్కడ కూడా దివ్యదృష్టి లభించిన వెంటనే స్వర్గములోకి వెళ్ళిపోతారు. అక్కడ రాకుమార- రాకుమారీల వద్ద మురళి(పిల్లనగ్రోవి) మొదలైన వస్తువులన్నీ వజ్రాలతో చేయబడి ఉంటాయి. ఇక్కడ అలాంటి వస్తువులు ధరిస్తే దోచుకొని వెళ్ళిపోతారు. కత్తితో పొడిచైనా లాక్కెళ్తారు. అక్కడ ఇలాంటి విషయాలు జరగవు. ఈ ప్రపంచము చాలా పురాతనమై, మురికి పట్టిపోయింది. ఈ లక్ష్మీనారాయణుల ప్రపంచము వాహ్! వాహ్‌గా(బేషుగ్గా) ఉండేది. వజ్ర వైడూర్యాల భవనాలుండేవి. ఒంటరిగా వారు మాత్రమే ఉండరు కదా. దానిని స్వర్గము అని అంటారు. మనము స్వర్గానికి అధికారులుగా ఉండేవారమని మీకు తెలుసు. ఈ సోమనాథ మందిరాన్ని మనమే నిర్మించాము. ఒకప్పుడు ఎలా ఉన్నాను. తర్వాత భక్తిమార్గములో మందిరాలు నిర్మించి ఎలా పూజించాను? అని ఇతను అర్థము చేసుకుంటారు. ఆత్మకు తన 84 జన్మల జ్ఞానముంది. ఎన్ని వజ్రవైడూర్యాలు ఉండేవి! అవన్నీ ఎక్కడకు పోయాయి? కొద్ది కొద్దిగా నెమ్మదిగా అన్నీ సమాప్తమవుతూ పోయాయి. ముస్లింలు వచ్చి దోచుకొని వెళ్ళి గోరీలను వజ్రాలతోఅలంకరించుకున్నారు. తాజ్‌మహలు మొదలైన వాటినికట్టించారు. ఆ తర్వాత బ్రిటీషు ప్రభుత్వము వారు అక్కడ నుండి తవ్వుకొని తీసుకు వెళ్ళారు. ఇప్పుడు వజ్రాలే లేవు. భారతదేశము భికారిగా అయిపోయింది. అన్నిచోట్ల అప్పులు తీసుకుంటూ ఉంది. ధాన్యము, పంచదార మొదలైనవేవీ లభించడము లేదు. ఇప్పుడు విశ్వాన్ని పరివర్తన చేయాలి కాని అంతకుముందే ఆత్మ బ్యాటరీని సతోప్రధానంగా చేసుకునేందుకు ఛార్జి చేసుకోవాలి. అందుకు తండ్రిని తప్పకుండా స్మృతి చేయాలి. బుద్ధియోగము తండ్రితో ఉండాలి. వారి నుండే వారసత్వము లభిస్తుంది. ఇందులోనే మాయ యుద్ధము చేస్తుంది. ఇంతకుముందు మీకు ఈ విషయాలు అర్థమయ్యేవి కాదు. ఇతరుల వలెనే మీరు కూడా ఉండేవారు. ఇప్పుడు మీరు సంగమయుగానికి చెందినవారు. వారంతాకలియుగానికి చెందినవారు. వీరు నోటికి వచ్చినదంతా చెప్తారని మనుష్యులు అంటారు. కాని అటువంటి వారికి అర్థము చేయించేందుకు యుక్తులు కూడా ఉంటాయి కదా. నెమ్మది నెమ్మదిగా మీరు వృద్ధి చెందుతూ ఉంటారు. ఇప్పుడు బాబా చాలా పెద్ద విశ్వ విద్యాలయాన్ని తెరుస్తున్నారు. ఇందులో అర్థము చేయించేందుకు చిత్రాలు కావాలి కదా. పోను పోను ఈ

చిత్రాలన్నీ ట్రాన్స్‌లైట్ చిత్రాలుగా తయారవుతాయి. వాటి ద్వారా అర్థము చేయించడం మీకు సులభమౌతుంది.

మనము మళ్లీ మన సామ్రాజ్యాన్ని, తండ్రిని స్మృతి చేయడం ద్వారా, వారిచ్చు జ్ఞానము ద్వారా స్థాపన చేస్తున్నామని మీకు తెలుసు. కానీ మాయ మధ్యలో చాలా మోసగిస్తుంది. తండ్రి అంటున్నారు - మోసపోకుండా తప్పించుకోండి. బాబా యుక్తులు తెలిపిస్తూనే ఉంటారు. తండ్రిని స్మృతి చేస్తే మీ వికర్మలు వినాశనమౌతాయని మీరు ఈ లక్ష్మీనారాయణులుగా అవుతారని చెప్తూ ఉండండి. ఈ బ్యాడ్జీలు మొదలైనవన్నీ స్వయం భగవంతుడే తయారు చేశారు. అందువలన అవంటే ఎంత గౌరవముండాలి. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

**ధారణ కొరకు ముఖ్య సారము:**

1. సర్వ గుణాలతో స్వయాన్ని అలంకరించుకోవాలి. ఎప్పుడూ ఎవ్వరికీ దుఃఖమివ్వరాదు. అందరికీ సుఖమునిచ్చు దారిని తెలపాలి.
2. మొత్తం ప్రపంచమంతా శ్మశానంగా తయారయ్యింది. అందువలన దీని పై మనస్సు ఉంచరాదు. ఇప్పుడు మనము బదిలీ అవుతున్నామనే స్మృతిలో ఉండాలి. మనము నూతన ప్రపంచంలోకి వెళ్ళాలి.

వరదానము :- " ప్రవృత్తిలో ఉంటూ మేరేపన్(నాది)ను త్యాగం చేసే సత్యమైన ట్రస్టీ, మాయాజీత్ భవ "

ఎలాగైతే మురికిలో పురుగులు జన్మిస్తాయో, అలా ఎప్పుడైతే మేరేపన్ వచ్చిందంటే మాయ జన్మిస్తుంది. మాయాజీతులుగా అయ్యేందుకు సహజ విధి - స్వయాన్ని ట్రస్టీగా భావించడం. బ్రహ్మాకుమారులనగా ట్రస్టీలు. ట్రస్టీలకు ఎవ్వరితోనూ మోహముండదు ఎందుకంటే వారిలో మేరాపన్ ఉండదు. గృహస్థులమని భావిస్తే మాయ వస్తుంది. ట్రస్టీగా భావిస్తే మాయ పారిపోతుంది. అందువలన అతీతంగా అయిన తర్వాత ప్రతి కార్యంలోకి వస్తే మాయాప్రూఫ్‌గా ఉంటారు.

స్లోగన్ :- " ఎక్కడ అభిమానముంటుందో, అక్కడ అవమాన ఫీలింగ్ తప్పకుండా వస్తుంది. "

-: ఓంశాంతి :-